
# నవభూమి వరంగల్

అనుబంధం

03 ఫిబ్రవరి,2025 సోమవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in

## సర్కారు దవాఖానల్లో మందుల కొరత



**మహబూబాబాద్-నవభూమి** :మహబూబాబాద్ జిల్లా వైద్యశాలకు వచ్చే రోగులు వై ద్య పరీక్షలు మొదలు మందు ల వరకు అన్నీ బయటనే కొనుగోలు చేయాలి. దవాఖానలో గుండె, కంటి, దంత సం బంధిత వైద్య నిపుణులు లేరు. విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్లు అరకొరగా మందులు రాసి పంపిస్తున్నా రు. వీటిలో కొన్ని రకాల మందులు దవాఖానలో లభిస్తుండగా, మరికొన్ని ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సి వస్తున్నది. వీటికోసం సగటు రోగి రూ.500 నుంచి రూ.1500 వరకు ఖర్చు చేయాల్సివస్తున్నది.కేసముద్రం మండలం ఉత్తరతండాకు చెందిన కమిలి కంటి నొప్పితో జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన వచ్చింది. కంటి వైద్యనిపుణుడు లేకపోవడంతో అకడున్న వేరే డాక్టర్ చూసి రెండు రకాల ఐ డ్రాప్స్ రాశాడు. ఇందులో ఒకటి దవాఖానలోనే ఇవ్వగా, మరో రకం డ్రాప్స్ బయట కొనుగోలు చేసింది.కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన బానోత్ వెంకన్నకు గతంలో రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. ప్రస్తుతం బాగానే ఉన్నా ఇటీవల వ్యవసాయ పనులు చేస్తుండగా కాలికి దెబ్బతగలగా, ప్రభుత్వ దవాఖానకు వచ్చాడు. డాక్టర్ పరీక్షించి కొన్ని మందులు రాశాడు. ఎన్నిసార్లు వచ్చినా అవే మందులు ఇస్తుండడంతో నొప్పి తగ్గడం లేదని ఆ చిట్టిని అక్కడే వదిలేసి ప్రైవేటు దవాఖానకు వెళ్లాడు.నెల్లికుదురు మండలం ఆలేరుకు చెందిన ఆంగోత్ భూలక్ష్మి పంటినొప్పితో ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. ఆరు రకాల మందులు రాశారు. వీటిలో మూడు రకాల మందులు ఆసుపత్రిలో లభించగా, మరో మూడు రకాలు బయట కొనుగోలు చేసింది. దీంతో ఆమెకు రూ.1500ల బారం పడింది.మందులు లేక బయటతెచ్చుకుంటున్న ప్రజలుజయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (వంద పడకల దవాఖాన) జిల్లాకే పెద్ద ఆసుపత్రి. కానీ, వైద్యసేవలు మాత్రం అంతంత మాత్రమే. డాక్టర్లు సమయానికి రారు.. వచ్చిన డాక్టర్లు వైద్య పరీక్షలు చేసి మందులు రాస్తే, అన్నీ అందుబాటులో ఉండవు. కొన్ని మందులు బయట కొనాల్సిన పరిస్థితి. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి ప్రతి రోజూ వైద్య సేవల కోసం సుమారు 500 మంది వస్తుంటారు. శనివారం ఉదయం 8 గంటల నుంచే పేద ప్రజలు ఆసుపత్రికి చేరుకున్నారు. కానీ, డాక్టర్లు మాత్రం 10.30 గంటలకు కూడా రాకపోవడంతో ఓపీ తీసుకున్న పెషంట్లకు ఎదురుచూపులు తప్పలేదు. ఆసుపత్రి సూపరింటెండెంట్ కూడా 10.30గంటల వరకు విధులకు హాజరు కాలేదు. చాలాచోట్ల డాక్టర్లు రాక ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి.జిల్లా ప్రధాన ఆసుపత్రిలో మందుల కొరత గామ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రితో పాటు చంపక్ హిల్స్ ఎంసీహెచ్ దవాఖానలో మందుల కొరత ఉంది. జ్వరం, జలుబు, దగ్గు, నొప్పులు, బలహీనతతో వచ్చే రోగులకు ఇచ్చే మందులు అరకొరగా ప్రభుత్వం సప్లయ్ చేస్తుండడంతో బయట కొనుగోలు చేస్తున్నారు. జ్వరం తగ్గడానికి ప్యారాసిటమిల్‌తో కలిపి ఇచ్చే యాంటీ బయాటిక్స్, నొప్పులకు ఇచ్చే డైక్లోఫిన్, దగ్గు తగ్గడానికి ఇచ్చే అంబ్రాక్సిల్ సిరప్, సిప్రోఫ్లాక్సిన్, సిఫిక్సిమ్, బల హీనత నివారణకు ఇచ్చే బీ కాంప్లెక్స్, మల్టీ విటమిన్ వం టి మందులతోపాటు కొన్నిసార్లు అత్యవసరంగా ఇచ్చే మందులు, ఇంజెక్షన్లు, ఆపరేషన్ థియేటర్‌లో ఉపయో గించే కాటన్ కూడా అందుబాటులో ఉండడం లేదు.లేనివి టిక్ చేసి పంపిస్తున్నారు..ఏజెన్సీ ప్రాంతానికి సంజీవిని లాంటి ములుగు జిల్లా ప్రభుత్వ దవాఖానలో సరిపడా మందులు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ఉదయం 10 గంటల దవాఖానకు వచ్చి, ఓపీ తీసుకొని డాక్టర్ దగ్గరకు వెళ్లి అవస్థలను చెప్పి మందులు రాయించుకొని ఫార్మసీ వద్దకు వెళితే మొత్తం మందులు ఇవ్వడం లేదు. ఉన్న కొద్దిపాటి మందులను ఇచ్చి, లేని వాటికి టిక్ చేసి బయట కొనుక్కొవాలని సూచిస్తున్నారని పలువురు చెబుతున్నారు. పేరుకే పెద్ద దవాఖాన.. కానీ, ఇక్కడ ఓపీ తప్పా మిగతావన్నీ బయట కొనాల్సిందేనని అంటున్నారు. రోజువారీగా రోగులకు మందుల పంపిణీ జరుగుతున్న తీరును మాత్రం పరిశీలించడం లేదని వాపోతున్నారు. ఏటూరునాగారం సీహెచ్‌సీతోపాటు పీహెచ్‌సీల్లో కూడా ఇదే పరిస్థితి. ఇదిలా ఉండగా, ప్రస్తుతం దవాఖానలో మందులు లేవని చెప్పుతున్న ఫార్మసీ అధికారు లు.., కాలం చెల్లిన మందులను కుప్పలు తెప్పలుగా దవాఖాన వెనుక కాల్చివేస్తున్నారని ఆరోపిస్తున్నారు.యాంటీ బయాటిక్స్ కొరతవరంగల్ ఎంజీఎం దవాఖాన, సీకేఎం ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్, ప్రాంతీయ నేత్ర వైద్యశాలల్లో పరిస్థితి అధ్వానంగా ఉన్నది. సాధారణంగా వినియోగించే మందులు మాత్రమే అందిస్తున్నారు తప్ప.. అత్యవసర సమయాల్లో అందించే యాంటీ బయాటిక్స్ తగినన్ని నిల్వలు లేని కారణంగా రోగులకు అందించలేకపోతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రైవేటుగా కొనుక్కొని వాడాలని వైద్యులు రోగులకు సూచిస్తున్నారు. వరంగల్ ఎంజీఎం దవాఖానలో అత్యవసర విభాగంలో అవసరానికి తగిన మందులు లేకపోవడంతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను కాపాడుకోవడం కోసం ప్రైవేట్ మందులు కొనుగోలు చేయక తప్పడం లేదు. ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో మల్టీ విటమిన్ మందు లు అందుబాటులో ఉన్నా, కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులకు ఇవ్వడానికి తగినన్ని యాంటీ బ యాటిక్స్ మందులు అందుబాటులో లేవు. సీకేఎం దవాఖానలో సైతం ఇదే పరిస్థితి. గర్భిణుల్లో పిండం ఎదుగుదల, రక్తహీనత తగ్గించడానికి వినియోగించే కాల్షియం, ఐరన్, విటమిన్ బీ, విటమిన్ సీ, ఫోలిక్‌యాసిడ్ మాత్రలు మాత్రమే అందుబాటులో ఉ న్నా యి. పేషెంట్ శరీర స్థితిని బట్టి శస్త్రచికిత్స సమయంలో అవసరమయ్యే యాంటీబయాటిక్స్ మందులూనింగ్ బయటకు రాశారు..కడుపునొ ప్పితో వారం క్రితం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్ లేడు. శనివారం రమ్మని చెప్పారు. డాక్టర్ చెక్ చేసి సానిం గ్ తీసుకురావాలని బయటకు రాశాడు. ప్రైవేట్‌లో సానింగ్, రిపోర్టు పట్టుకొని డాక్టర్ వద్దకు పోతే ఆరు రకాల మందులు రాశాడు. ఇందులో నాలుగు రకాలు ఇవ్వ గా, ప్రైవేటు మెడికల్ షాపులో రెండు రకాలు కొనుగోలు చేశాను. రూ.600ల నుంచి రూ.800ల వరకు ఖర్చు అయింది. ఇస్లావత్ సత్తెమ్మ, మహబూబాబాద్అన్ని మందులు ఇస్తలేరు..ఆరోగ్యం బాగాలేక ములుగు ప్రభుత్వ దవాఖానకు వచ్చాను. డాక్టర్ చూసి మందులు రాసి ద వాఖానలోనే తీసుకొమ్మని చె ప్పారు. ఫార్మసీ కాడికి వెళితే అ న్ని మందులు లేవు.. ఉన్నవే ఇ స్తాను.. మిగతావి బయట కొనమన్నారు. డాక్టర్ అన్ని మందులు ఇక్కడే తీసుకొమ్మారని అంటే లేవనే సమాధానమే మళ్లీ చెప్పారు. చేసేదేమీ లేక ఇచ్చిన మందులను తీసుకొని లేని మందులను బయట కొన్నా.సిమెంట్ పట్టి బయట తెచ్చుకున్న..వాలీబాల్ ఆడుతుండగా చేతి మణికట్టు వద్ద బెణికింది. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వచ్చిన. డాక్టర్ పరీక్షించి మందు లు, సిమెంటు పట్టి రాశా డు. మెడికల్ వార్డుకు వెళ్లితే మందులు మాత్రమే ఇచ్చి, సిమెంట్ పట్టి బయట తెచ్చుకొమన్నారు. ప్రైవేట్ మెడికల్ షాపునకు వెళ్లి రూ.600 చెల్లించి సిమెంట్ పట్టి తెచ్చుకున్నా. అన్ని రకాల మందులు దవాఖానలో అందుబాటులో ఉంచాలి. లేకపోతే మాలాంటి పేదలం ఆర్థికంగా ఇబ్బందిపడుతాం.

## వర్గీకరణపై సీఎం రేవంత్ మోసం



**జనగామ-నవభూమి** : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఉద్యోగ నోటిఫికేషన్ల భర్తీ లో వెంటనే అమలు చేస్తామని శాసనసభ సమావేశాల సాక్షిగా ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి మాట తప్పి మాదిగ జాతి ప్రజలను మోసం చేశాడని ఎమ్మార్పీఎ స్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విమర్శించారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో ఎ మ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించే 'లక్ష డప్పులు-వేల గొంతులు' సాం స్కృతిక మహా ప్రదర్శన నిర్వహించారు. అనంతరం స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్‌లో నిర్వహించిన సభలో అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాదిగ, మాదిగ ఉప కులాల ప్రతినిధులు పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్య, డాక్టర్ సీహెచ్ రాజమౌళి, డాక్టర్ సుగుణాకర్‌రాజు, డాక్టర్ వంశీ హాజరయ్యారు.మందకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం నాటి ఉద్యమ నేత కేసీఆర్ గొంగళి పురుగునై నా ముద్దాడుతానని చెప్పి అన్ని పార్టీల మద్దతు కూడగట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. ఇదే తరహాలో నేను కూడా ఎస్సీ వర్గీకరణకు దేశంలో అనుకూలంగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు మద్దతు తీసుకున్నానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న ప్రతిసారి మాలల ఒత్తిడికి తలొగ్గి మాదిగలను మోసం చేస్తూనే ఉందని మందకృష్ణ విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట తప్పడం వల్లే మాదిగలు మళ్లీ రోడ్లపైకి రావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు.ఎస్సీ వర్గీకరణకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు : ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ అమలుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుందని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. వర్గీకరణ న్యాయమైన డిమాండ్‌గా భావించిన తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ గత అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో వర్గీకరణ అమలయ్యే వరకు బీఆర్ఎస్ మంద కృష్ణ ఉద్యమానికి బాసటగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకు ముందు స్థానిక నెహ్రూపార్కు ఏరియా నుంచి ఎన్ఎంఆర్ గార్డెన్ వరకు వందలాది మంది డప్పు కళాకారులతో కలిసి మంద కృష్ణ మాదిగ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన దళిత సంఘాల నాయకులు రాగల్ల ఉపేందర్, పైసా రాజశేఖర్, పసుల ఏబెల్, గద్దల నర్సింగరావు, బొల్లం శారద, విజయ్, ప్రవీణ్, నవీన్, నీల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు



## మిర్చి పంట క్షేత్ర స్థాయి ప్రదర్శనలో అడ్వంట సీడ్స్ కంపెని బృందం




**కాటారం,ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:** పలిమెల మండలం పంకెన గ్రామంలో అడ్వాంతా సీడ్స్ కంపనీ వారు గోల్డెన్ వండర్ మిర్చి రకాన్ని దుర్గం బానయ్య కు చెందిన మిర్చి తోటను సుమారుగా 160 మంది రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శనలో ప్రదర్శన నిర్వహించారు.ప్రస్తుతం ఉన్న వాతావరణంలో గోల్డెన్ వండర్ అనే రకం అన్ని రకాల చీడపీడలను తట్టుకుని పచ్చ ధనంతో తోట ఏపుగా పెరుగుతుందని,మంచి కాపు వస్తుందని, పంట దిగుబడి కూడా అధిక మొత్తంలో వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.కంపెనీ మేనేజర్ మనోజ్ చౌదరి మాట్లాడుతూ రైతులు పంట వేసే టప్పుడే నాణ్యమైన విత్తనాలను ఎంచు కొనాలని, రైతులు పంట అధిక దిగుబడి పొందడానికి సలహాలు,సూచనలు అందించారు.ఈ కార్య క్రమంలో డీలర్లు తడుకల మహేష్,వీరస్వామి, రాజు,కంపనీ ప్రతినిధి తోట సమ్మయ్య,చుట్టు ప్రక్కల గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావుకు మహబూబాబాద్ ఎస్పీ నివాళి



**మహబూబాబాద్ ఫిబ్రవరి 2, నవభూమి:** డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు.ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, సోమేశ్వరరావు పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఘటనపై ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సోమేశ్వరరావు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటాం అని ఎస్పీ హామీ ఇచ్చారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా నిలుస్తామని తెలిపారు.ఈ ఘటన పోలీస్ శాఖలో విషాదాన్ని నింపింది. సోమేశ్వరరావు కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ సహచర పోలీసులు, అధికారులు నివాళులర్పించారు.

## మిరప రైతుకు కష్టాలు

**నర్సింహుల్‌పేట-నవభూమి :** గత ఏడాది మురిపించిన మిరప ఈ ఏడాది రైతులకు కన్నీళ్లను తెప్పిస్తున్నది. లక్షల్లో పెట్టుబడి పెట్టి, ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక అన్నదాతలు ఆగమవుతున్నారు. పెట్టిన పెట్టుబడి కూడా వచ్చేలా లేదని దిగాలు చెందుతున్నారు. ఓ పక్క తెగుళ్లతో దిగుబడి తగ్గినా.. ధర ఉంటుందని ఆశ పడిన రైతులకు నిరాశే మిగిలింది. వ్యవసాయ మార్కెట్‌కు పెద్దఎత్తున మిర్చిపంట తరలిరావడం.. గోదాముల్లో గతేడాది పంట పేరుకుపోవడం.., అంతర్జాతీయంగా ఎగుమతులు తగ్గడంతో మిర్చిపంటకు గిట్టుబాటు ధర రావడం లేదు.

# కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం

### ◆ జిల్లా ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి పోలం రాజేందర్



**మహాముత్తారం ఫిబ్రవరి02 నవభూమి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో ఆదివాసీలకు ఎలాంటి కేటాయింపులు పెంచకుండా, గత బడ్జెట్ లో కేటాయించిన దాని కంటే తక్కువ పెంచి తీవ్ర అన్యాయం చేసిందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆదివాసి గిరిజన సంఘం కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు. పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేటాయింపుల్లో గతంలో ఎన్నడు లేని విధంగా గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం బడ్జెట్ను తీవ్రంగా ఖండించింది. వికసిత్ భారత్ అంటూ ప్రచారాన్ని ఊదరగొట్టిన కేంద్ర బిజెపి ప్రభుత్వం గిరిజనులను మరింత పేదరికంలో నెట్టే విధంగా బడ్జెట్ కేటాయింపులున్నాయని విమర్శించారు. మొత్తం 50,65,345 కోట్ల బడ్జెట్లో, దేశ గిరిజన జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాంగబద్ధంగా కేటాయింపులు చేయాల్సిన 7 శాతం ప్రకారం గిరిజన సబ్ ప్లాన్ కు 3,54,574 కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం 1,29,249 కోట్లు మాత్రమే కేటాయించి గిరిజనులకు తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. ఇందులోనే గిరిజన వ్యవహారాల శాఖకు గత ఏడాది 13,000 కోట్లు కేటాయించగా ఈ ఏడాది బడ్జెట్లో అదనంగా కేవలం 1925 కలిపి 14,925 కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని విమర్శించారు. గిరిజనుల అభివృద్ధికి నేరుగా ఉపయోగపడే రంగాల్లో కేటాయింపులు పూర్తిగా తగ్గించి కార్పోరేట్లు,బడా కాంట్రాక్టర్లు, ధనవంతుల ప్రయోజనాలకు లబ్ధి చేకూర్చే రంగాల్లో మాత్రం గణనీయమైన కేటాయింపులు చేసిందని అన్నారు, ఉన్నత విద్యలో గిరిజన విద్యార్థులను మరింత ప్రోత్సహించాల్సిన కేంద్ర ప్రభుత్వం గతేడాది 240 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది కేవలం 2 కోట్లు మాత్రమే కేటాయించడం దేనికి సంకేతమో కేంద్రం ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు, ఫ్రీ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 440కోట్లు కాగా ఈ ఏడాది 313కోట్లు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ లకు గతేడాది 2432 కోట్లు కేటాయించగా ఏడాది 30 కోట్లు మాత్రమే అదనంగా పెంచి చూపించారన్నారు. దేశంలో గణనీయంగా పెరుగుతున్న గిరిజన విద్యార్థుల సంఖ్యతో పోల్చుకుంటే ఇవి ఏమాత్రం సరిపోవని ఆందోళన వ్యక్తం చేశారు. అర్థంపర్థం లేని పథకాల పేర్లు పెట్టి గిరిజనులను మాయ చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ధరిత్రి ఆబాజన్ జాతీయ గ్రామ్ వికాస్ అభ్యాన్ పథకానికి గతేడాది కేటాయించిన 500 కోట్లు ఖర్చు చేయకుండానే ఈ ఎడాది ఏకంగా 2000 కోట్లకు పెంచిందని అన్నారు. రాజ్యాంగబద్ధంగా 275(1) అధికరణ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత గిరిజనుల అభివృద్ధికి గ్రాంట్ గా ఇవ్వాల్సిన నిధులను సైతం పెంచకపోవడం దుర్మార్గమని ఆరోపించారు. దీనికి గతేడా 1541 కోట్లు కేటాయించగా ఈ ఏడాది ఒక్క రూపాయి కూడా అదనంగా కేటాయించలేదని వాపోయారు. ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా ఎన్నికల ముందు హడావిడిగా కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో గిరిజన యూనివర్సిటీని నిర్మించి ప్రారంభిస్తామని ప్రకటించారు. కానీ ఈ బడ్జెట్లో ఆంధ్ర తెలంగాణ యూనివర్సిటీలకు కలిపి ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గిరిజనులను మోసం చేసిందని విమర్శించారు. రాజ్యాంగం ప్రకారం గిరిజనులకు హక్కుగా కేటాయింపులు చేయాల్సిన గిరిజన సబ్ ప్లాన్ లో సైతం గిరిజనుల అభివృద్ధికి ఏమాత్రం సంబంధంలేని వాటిలో భారీగా కేటాయింపులు చూపడం అన్యాయమన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన తెగల్లో పెరుగుతున్న నిరుద్యోగాన్ని రూపుమాపే విధంగా చిన్న పరిశ్రమలు, స్కిల్ డెవలప్మెంట్, ఉపాధి వంటి రంగాల్లో నిధులను అధికంగా కేటాయించకపోవడం అన్యాయం అని మండి పడ్డారు. గిరిజనుల్లో పేదరికం,అనారోగ్యం రోజు రోజుకు పెరుగుతోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసిన తరుణంలో కూడా ఉపాధి హామీ పథకం, ఆరోగ్యం వంటి కీలక రంగాల నిధుల్లో కోత పెట్టడం కేంద్ర బిజెపి ప్రభుత్వం యొక్క బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని తీవ్రంగా ఆరోపించారు.

# మేడారం జాతరకు దక్కని జాతీయ హోదా





**వరంగల్-నవభూమి :**గిరిజన వర్సిటీకి నిధులు లేవుఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగా స్పదించింది. ఏడాది క్రితం గిరిజన యూనిర్సిటీ ఏర్పాటును మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 360 ఎకరాలను యూనివర్సిటీ కోసం అప్పగించింది. రూ.890 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. నిధులను విడుదల చేయకపోవడంతో యూనివర్సిటీకి అవసరమైన భవనాలు, ఇతర వసతుల కల్పన ముందుకు సాగడం లేదు. తాజా బడ్జెట్‌లోనూ తదుపరి నిధుల విడుదలపై ఎలాంటి ప్రకటన చేయలేదు.ముందుకుసాగని ఎయిర్‌పోర్టు ప్రక్రియ రాష్ట్రంలో రెండో ఎయిర్‌పోర్టును వరంగల్ జిల్లా మామునూరులో ఏర్పాటు చేసే ప్రతిపాదన అంశం ఏండ్లుగా నెమ్మదిగా సాగుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను మొదలుపెడుతున్నట్లు ప్రకటించినా ఈ పనులు ముందుకు సాగడంలేదు. కేంద్ర ప్రభుత్వం ఇక్కడ విమానాశ్రయం కోసం నిధులు కేటాయించలేదు. రెండు ప్రభుత్వాల తాత్సారంతో మామునూరు ఎయిర్‌పోర్టు అభివృద్ధిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.టెక్స్‌టైల్ పార్కును పట్టించుకోలే దేశంలోనే అతి పెద్ద టెక్స్‌టైల్ పార్కును కేసీఆర్ ప్రభుత్వం వరంగల్ జిల్లాలో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు పేరుతో చేపట్టింది. మౌలిక వసతులను అభివృద్ధి చేయడంతో ఇప్పటికే పలు కంపెనీలు ఇక్కడ కార్యకలాపాలు ప్రారంభించేందుకు సిద్ధమయ్యాయి. పీఎం మిత్ర(ప్రధానమంత్రి మెగా ఇంటిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్ అండ్ అపెరల్) పథకంలో టెక్స్‌టైల్ పార్కును చేర్చే విషయంలో ఇప్పటికీ అస్పష్టత ఉన్నది. కేంద్రం ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలను గ్రాంటుగా ఇవ్వాల్సి ఉన్నా నిధులు మంజూరు చేయడం లేదు. నిబంధనలు, మార్గదర్శకాల పేరుతో నిధులపై తేల్చడం లేదు. రాష్ట్రంలోని లోక్‌సభ సభ్యులు ఈ విషయంపై ఒత్తిడి తేకపోవడంతో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను బడ్జెట్‌లో పట్టించుకోలేదు..అతీగతీ లేని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత రెండో పెద్ద నగరంగా ఉన్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అండర్ గ్రౌండ్ డ్రేనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకున్నది. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 1500 కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక పారిశుధ్య నిర్వహణ అ ధ్వాన్నంగా ఉంటున్నది. అన్ని కాలాల్లోనూ వరంగల్ నగరంలో దోమల తీవ్రత ఎక్కువ. దీంతో వ్యాధులు విజృంభిస్తున్నాయి. గ్రేటర్ వరంగల్‌ను సరికొత్తగా మార్చే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.4, 170 కోట్లను నవంబర్ 18న కేటాయించింది. ఇప్పటికీ ఈ ప్రాజెక్టు పనులు మొదలు కాలేదు. పనులను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం పలుమార్లు కేంద్రా న్ని కోరింది. బడ్జెట్‌లో గ్రేట ర్ వరంగల్ ప్రస్తావన ఎక్కడా కనిపించలేదు.పన్ను చెల్లింపుదారులకు ఊరట ఆదాయపు పన్ను పరిమితిని రూ.12లక్షలకు పెంచడం వ్యక్తిగత ప న్న చెల్లింపుదారులకు, ముఖ్యంగా మధ్యతరగతికి చెందిన వేతనజీవులకు ఉపశమనం. వ్యవసాయరంగంలో పప్పు ధాన్యాల ఉత్పత్తి, నీటిపారుదల, రైతు సంక్షేమంపై దృష్టిసారించి, వ్యవసాయానికి అధిక నిధులు కేటాయించారు. ఆరోగ్య సంరక్షణ కోసం జాతీయ ఆరోగ్య మిషన్ విస్తరణకు ప్రభు త్వం నిధులను కేటాయించి, సామాన్యులకు ఆరోగ్య సేవలను అందుబాటులో తీసుకొచ్చే అవకాశం కల్పించారు. పదవీ విరమణ ఉద్యోగులు పొదుపు చేసేలా ప్రోత్సహించారు. సీనియర్ సిటిజన్స్‌కు డిపాజిట్ వడ్డీపై టీడీఎస్ మినహాయించి, ప్రస్తుతం ఉన్న రూ.50వేల నుంచి రూ.లక్ష వరకు పెంచడం వారికి ఎంతో ఊరట కలిగించింది. %-% పీవీ నారాయణరావు, ప్రముఖ చార్టర్డ్ అకౌంటెంట్ రైల్వే డివిజన్ రాలేదు దేశంలోనే కీలక జంక్షన్‌గా ఉన్న కాజీపేటలో డివిజన్ ప్రతిపాదనను కేంద్రం పట్టించుకోలేదు. కోచ్ ఫ్యాక్టరీ విషయంలోనూ ఇలాగే జరిగింది. 2023 జూలై 8న కాజీపేటలోని 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ భూమిపూజ చేశా రు. రూ.521 కోట్లతో ఈ పనులు జరుగుతున్నా యి. రైల్వే బోర్డు సెప్టెంబర్ 9న వ్యాగన్ ఫ్యాక్టరీని కోచ్ ఫ్యాక్టరీగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నది. ప్రజలకు పన్ను ఉపశమనం, వ్యాపార ప్రోత్సాంపై దృష్టిసారించింది. ప్రధానంగా 12 లక్షల వరకు ఆదాయానికి పన్ను మినహాయింపు, మూలధన వ్యయం పెంపు, ఎంఎస్‌ఎంఈ అండ్ స్టార్టప్‌లకు మద్దతు, బీమా రంగంలో ఎఫ్‌డీఐ సంస్కరణలు ఉన్నాయి.

# బీరప్ప స్వామి ఆలయానికి భూమి పూజ





**కాటారం,జనవరి 2 నవభూమి ప్రతినిధి :** యాదవుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప స్వామి దేవాలయ నిర్మాణం కొరకు అఖిల భారత యాదవ సంఘం గారెపల్లి వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉదయం శ్రీ మహంకాళి బీరప్ప స్వామి నూతన గుడి నిర్మాణం కోసం భూమి పూజ కార్య క్రమం నిర్వహించారు.ఆలయ నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించి, భాగస్వాములు కావాలని యాదవ సంఘం సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం కుల బాంధవులు,స్థానిక ప్రజలు, పలువురు ప్రజా ప్రతినిధులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి యాదవ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రులు ఎర్రబెల్లి, హరీష్ రావు



**పాలకుర్తి నవభూమి జనవరి 02: :**జనగామ జిల్లా పాలకుర్తి మండల మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు కుమారుడు దీపక్ రావు - యామినిల వివాహం హైద్రాబాద్ హరిత ప్లాజా హెూటల్ ఐఏఎస్ ఇన్స్టిట్యూట్ లో ఆదివారం జరుగగా, వివాహ వేడుకకు రాష్ట్ర మాజీ మంత్రులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు,మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుహాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ప్రజావాణి రద్దు

## భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం,ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి :** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3 సోమవారం రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమాలను తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన లో తెలియజేసాడు.

# సిద్ధార్థ విధ్యాలయంలో ఘనంగా మాక్ అసెంబ్లీ

## సిద్ధార్థ విద్యాలయం ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్








**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 02 :**జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో సిద్దార్థ విద్యాలయంలో విద్యార్థులే రాజకీయ నాయకులయ్యారు. ఒకరు సీఎం, మరొకరు డిప్యూటీ సీఎం, ఇంకొకరు ప్రతిపక్ష నేత.. మరికొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు, మధ్య వాద ప్రతివాదాలు. ఆలోచింపజేసే చర్చలు. వీటన్నింటికీ మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో శనివారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ వేదికగా నిలిచింది.పాఠశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, కరస్పాండెంట్ జె.ఊర్మిళ నేతృత్వంలో 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ గా పి. శివప్రసాద్, సీఎంగా కె.అఖిల్, స్పీకర్ గా ఆర్. హర్షిణి, డిప్యూటీ సీఎంగా ఎల్. సుప్రియ, ప్రధాన ప్రతిపక్ష నేతలుగా అభినయ్, వేణు, వివేక్, కె.యశ్వంత్ లు వ్యవహరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. అచ్చం నిజమైన నాయకుల్లా మాట్లాడుతూ వివిధ అంశాలపై చర్చించారు. వారి మధ్య జరిగిన వాద ప్రతివాదాలు చూపరులను కట్టిపడేశాయి. లెక్కలతో సహా వారు మాట్లాడిన తీరు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది. నేటి బాలలే రేపటి నాయకులు అన్న చందంగా కార్యక్రమం ఆద్యాంతం విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన సోషల్ టీచర్ బి. వెంకట సోములు, ఇతర టీచర్లు, సిబ్బందిని పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు

## పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్



**పాలకుర్తి నవభూమి జనవరి 02 :** హైదరాబాద్ బేగంపేటలోని హరిత ప్లాజా హెూటల్లో పాలకుర్తి మండల మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు కుమారుడు దీపక్ రావు యామిని వివాహ వేడుకకి,పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్ ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జోగు కుమార్, లకావత్ నాగరాజు జనగామ జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కోలా నారాయణ పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, గాదేపాక శ్రీనివాస్ మండల యువజన నాయకులు, శ్రావణ్ కుమార్, బానోత్ మహేందర్, సురేష్, కుంతవత్ కమలాకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

## జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 02 :**నేడు సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో జిల్లా అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులలో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు,ఈ విషయాన్నీ ప్రజలు గమనించాలని కలెక్టర్ కోరారు.

# నేడు క్యాంప్ ఆఫీసులో ఘనంగా ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి జన్మదిన వేడుకలు

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి నవభూమి జనవరి 02** :జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో నేడు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ శాసనసభ్యులు లేడి సింగం మామిడాల యశస్విని రెడ్డి జన్మదిన వేడుకలు ఉదయం 09:00 గంటలకు ఘనంగా నిర్వహించడం జరుగుతుందనిబ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు రాపాక సత్య నారాయణ ఆదివారం తెలియజేశారు. కావున పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల నాయకులు అనుబంద సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రజలు అభిమానులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలియజేశారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య





**కాటారం,ఫిబ్రవరి 2 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రం లోనీ గారెపల్లి లో గల సర్దార్ పాన్ షాప్ వారి సోదరుడు సబ్దర్ శనివారం రోజు రాత్రి గుండె పోటుతో మరణించగా కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య విషయం తెలుసు కొని వారి ఇంటికి వెళ్లి సబ్దర్ పార్థివ దేహానికి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.క్లిష్ట సమయంలో మనో ధైర్యం కోల్పోకుండా ధైర్యంగా ఉండాలని సర్దార్ కు ధైర్యాన్ని నింపాడు.అలాగే శ్రీపాద కాలనీ లో నివాసం ఉంటున్న రాంభట్ల కృష్ణమోహన్ శర్మ అయ్యగారు వారి తండ్రి సత్యనారాయణ వృద్ధాప్య అనారోగ్య కారణాలతో శనివారం రాత్రి మరణించగా విషయం తెలుసుకొని కాటారం మాజీ ఎంపీపీ సమ్మయ్య వారి ఇంటికి వెళ్లి కృష్ణ మోహన్ అయ్యగారు తండ్రి సత్యనారాయణ పార్థివ దేహనికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు.ఈ కార్యక్రమంలో గద్దె సమ్మిరెడ్డి,మహమ్మద్ అజిద్, ఆత్మకూరి కుమార్ యాదవ్,మొహమ్మద్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు.